MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 144 | శనివారం 19 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-







# నాలుగు దశాబ్దాల పేదల కల సాకారమైన వేళ




**28,445 కుటుంబాలకు యాజమాన్య హక్కులు**

**లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్‌లను పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు**

**(అంకుశం, విశాఖపట్నం, సెప్టెంబర్ 19):**

విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన ఉమ్మిడి మహాలక్ష్మి ఆనందంతో ఉప్పొంగిపోయింది. శనివారం 'పేదలకు పట్టాభిషేకం -- మీ ఇల్లు మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తన ఇంటి యాజమాన్య హక్కులు కల్పించే కన్వేయన్స్ డీడు అందుకున్నారు. అదే విధంగా విశాఖపట్నం రూరల్ మండలం భీమునిపట్నం నివాసి ఏగల అప్పలస్వామి కళ్లలో ఆనందం కన్పించింది. మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న హక్కు చివరకు సాకారమైందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఆస్తిని అనుభవిస్తున్నప్పటికీ పూర్తి యాజమాన్య హక్కులు లేకుండా ఉన్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కషితో ఈ హక్కులు లభించాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. 28,445 కుటుంబాలకు గహస్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ కన్వేయన్స్ డీడులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తితో అన్ని అభ్యంతరరహిత గహస్థలాలను రెగ్యులరైజ్ చేసి లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడులు అందజేశారు. గతంలోనే టీడీపీ ప్రభుత్వం ఈ స్థలాలకు పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పుడు పూర్తి యాజమాన్య హక్కులతో కన్వేయన్స్ డీడులు అందించడం గమనార్హం. కూటమి ప్రభుత్వం అందరికీ గహసౌకర్యం కల్పించేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత రెండేళ్లలో ఐదు లక్షల ఇళ్లు నిర్మించి పూర్తి చేశామని, మరో ఐదు లక్షల ఇళ్లు వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు లబ్ధిదారులందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. "ఇప్పుడు విశాఖపట్నం ఆగదు. ఇది అనివార్యమైన - మిగతా2లో




# అనంతలో 22న లోకేష్ పర్యటన

**మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్ల భద్రతను పరిశీలించిన డిఎస్పి...**

**పరిటాల శ్రీరామ్ తో కలిసి ఏర్పాట్ల పరిశీలననారా లోకేష్ టీం...**



**అంకుశం న్యూస్, రాప్తాడు, సెప్టెంబర్ 19**


అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్ ఈనెల 22న ఐటి విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం డిఎస్పి చంద్రశేఖర్ రాప్తాడులో లోకేష్ పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తో కలిసి ఆయన లోకేష్ ర్యాలీ నిర్వహించబోయే ప్రాంతాలు, విగ్రహావిష్కరణ, పార్టీ కార్యకర్తల సమావేశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక పోలీసులకు భద్రతకు సంబంధించిన పలు సూచనలను డిఎస్పి చేశారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ టీం కూడా రాప్తాడులో పర్యటించారు. ఈనెల 22న లోకేష్ పాల్గొనబోయే కార్యక్రమాలు అన్నింటి వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ పర్యటిస్తారు.. ఏ సమయానికి వస్తారు.. వంటి అంశాల గురించి శ్రీరామ్ తో పాటు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పార్టీ శ్రేణులకు కొన్ని సూచనలు కూడా లోకేష్ టీం చేసింది. రాప్తాడు పర్యటనకు సంబంధించి దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా పార్టీ శ్రేణులు తరలిరానున్నారని ఆయన చెప్పారు.



# ఆర్టీఐ కమిషన్ సంచల నిర్ణయం

**ఓ వ్యక్తి తన స్వప్రయోజనం కోసం వేసిన 102 అప్పీళ్లు డిస్మిస్**

**వివరాలు వెల్లడించిన చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్రీనివాసరావు, సమాచార కమిషనర్ ఆదెన్న**



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 19):**

రాష్ట్ర సమాచార కమిషన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒక సంచల నిర్ణయం తీసుకుంది. ఎటువంటి సామాజిక ప్రయోజనం లేకుండా తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం సమాచారహక్కు చట్టాన్ని అడ్డం పెట్టుకుని వివిధ శాఖల పీఐఓ అధికారులపై అనంతపురం జిల్లా కుందుర్పి మండలం కదరంపల్లికి చెందిన బి. గోపాల్ ఏపీ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ లో వేసిన 102 అప్పీళ్లను విచారించి అన్ని అప్పీళ్లను కొట్టివేస్తూ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వజ్జ శ్రీనివాసరావు, రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల ఆదెన్న ల్యాండ్ మార్క్ జడ్జెంట్ ఇచ్చారు. భవిష్యత్తులో బి. గోపాల్ వ్యక్తిగత ప్రయోజనాలతో వేసే సమాచార హక్కు దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా అధికారులకు వారు సూచించారు. కమిషన్ ప్రధానంగా పరిశీలించిన అంశం ఏమిటంటే, ఒక వ్యక్తి వందలాది - మిగతా2లో

# ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి జీవం పోస్తాం

**-- మహాకవి బోయి భీమన్న జయంతి ఉత్సవాల్లో మంత్రి దుర్గేష్**

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 19):**

రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి జీవం పోస్తాం అని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శనివారం మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న జయంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మంత్రి దుర్గేష్‌తో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వేడుకలో భాగంగా లో గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సాహితీవేత్త భూసురపల్లి వెంకటేశ్వర్లుని 'బోయి భీమన్న అవార్డు--2026'తో పురస్కరించారు. ఆయనకు జ్ఞాపిక, శాలువాతో పాటు రూ. 2 లక్షల నగదు పారితోషికం చెక్కును మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. - మిగతా2లో



# రీసర్వే పనులను పరిశీలించిన ధర్మవరం ఆర్డీఓ -- నాణ్యతతో సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశం

**అంకుశం న్యూస్ ధర్మవరం, సెప్టెంబర్ 19,** ధర్మవరం డివిజన్ పరిధిలో కొనసాగుతున్న రీసర్వే పనుల పురోగతిని ఆర్డీఓ గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వేలో భాగంగా జరుగుతున్న భూ కొలతలు, జాయింట్ ఎల్‌పీఎంల విభజన, రికార్డుల పరిశీలన తదితర అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. క్షేత్రస్థాయిలో రీసర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు వివరించగా, ఆయా సమస్యలకు నిబంధనల ప్రకారం పరిష్కారం చూపుతూ పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆర్డీఓ గారు సూచించారు. ముఖ్యంగా జాయింట్ ఎల్‌పీఎంల విభజన సమయంలో సంబంధిత పట్టాదారుల హక్కులు, భూమి విస్తీర్ణం, క్షేత్రస్థాయి అనుభవం మరియు అందుబాటులో ఉన్న రికార్డులను సమగ్రంగా పరిశీలించి, భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రీసర్వే పనుల్లో రెవెన్యూ, సర్వే సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో గుర్తించిన అంశాలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆర్డీఓ గారు సూచించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో సక్రమంగా ప్రతిబింబించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే, రీసర్వే ప్రక్రియలో రైతులు మరియు గ్రామస్థుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆర్డీఓ గారు పేర్కొన్నారు. తమ భూములకు సంబంధించిన రికార్డులు, హక్కులు, విస్తీర్ణం లేదా సరిహద్దులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే, వాటిని రీసర్వే సిబ్బంది



దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. రీసర్వే ద్వారా భూ రికార్డులను మరింత స్పష్టంగా, క్రమబద్ధంగా రూపొందించడంతో పాటు దీర్ఘకాలంగా ఉన్న భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపే అవకాశం ఉందని పేర్కొంటూ, రైతులు, గ్రామస్థులు అధికారులకు సహకరించి రీసర్వే పనులను విజయవంతంగా పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందించాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి జీవం పోస్తాం

-మొదటిపేజీ తరువాయి

'మహాకవి బోయి భీమన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రచనల ద్వారా అమరుడయ్యారు, ప్రాతఃస్మరణీయుడిగా నిలిచారు. ఆయన కవితాధోరణికి, ఉదాత్త భావజాలానికి నిజమైన అర్ధాంగి, సర్వస్వం ఆయన సతీమణి హైమావతి. భీమన్న రచనలు సమాజంలో ఎంతో స్పృహను, చైతన్యాన్ని రగిలించాయి. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న భీమన్న కళాపీఠాన్ని ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకష్ణ, అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు, బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, వారి కుటుంబ సభ్యులు, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, అధికారులు సుమన్, శ్రీనివాస్, పలువురు ప్రముఖ రచయితలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## భయం వద్దు.. ప్రతి పాము కాటు ప్రాణాంతకం కాదు

**-- ఇప్పుడు 108 అంబులెన్సుల ద్వారా కూడా చికిత్స**
**-- 25 వరకు అంతర్జాతీయ పాముకాటు అవగాహన కార్యక్రమాలు**
**-- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 19):** ప్రతి పాము కాటు ప్రాణాంతకం కాదని అందుకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం 108 అబులెన్స్‌ల ద్వారా కూడా పాము కాటుకు చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. శనివారం మంచి 25వ తేదీ వరకు అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు, నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావుతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని స్థాయిల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో ఉందన్నారు. పాటు కాటు విరుగుడుకు సంబంధించి వైద్య సేవల్ని బాధితులకు మరింత చేరువ చేసేందుకు 108 వాహనాల్లోనూ మందును అందుబాటులో ఉంచామన్నారు. ఈ సేవల ద్వారా 9 మందికి తక్షణ వైద్య సాయాన్ని అందించి ప్రాణాల ముప్పు నుంచి కాపాడామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో పాము కాటు కేసులు దాదాపు 4,500 నుంచి 4,800 మధ్య నమోదయ్యాయి. 2023లో 4,809, 2024లో 4,573, 2025లో 4,702 కేసులు నమోదయ్యాయి. 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు 4,111 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కేసులు పెరుగుతూ జూలైలో 890, ఆగస్టులో 1,051 కేసులు నమోదయ్యాయి. 2026 జనవరి--ఆగస్టు మధ్య శ్రీకాకుళంలో అత్యధికంగా 706 పాము కాటు కేసులు నమోదయ్యాయి. పశ్చిమగోదావరిలో 369, విజయనగరంలో 307, కష్ణాలో 296, ఏలూరులో 271 కేసులు నమోదయ్యాయి. తీర, గ్రామీణ ప్రాంతాల్లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండగా, అటవీ, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు.

హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు.

అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## ఆర్టీఐ కమిషన్ సంచల నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

సంఖ్యలో ప్రశ్నలు, ప్రశ్నావళి తరహా అంశాలతో దరఖాస్తులు దాఖలు చేసి, వాటన్నింటికీ పౌర సమాచార అధికారి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందా అని కమిషన్ పేర్కొంది . సమాచార హక్కు చట్టం ప్రజా అధికార సంస్థ వద్ద ఇప్పటికే ఉన్న లేదా దాని ఆధీనంలో ఉన్న సమాచారాన్ని పొందే హక్కును కల్పిస్తుంది. అయితే, పౌర సమాచార అధికారి కొత్త సమాచారాన్ని సష్టించడం, వివిధ రికార్డుల నుండి సమాచారాన్ని విస్తతంగా సేకరించి కొత్త రూపంలో తయారు చేయడం, విశ్లేషణ చేయడం, ఊహాత్మక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం లేదా అపరిమిత ప్రశ్నావళికి సమాధానాలు ఇవ్వడం వంటి బాధ్యత ఆర్టీఐ చట్టం వహించదని కమిషన్ స్పష్టం చేసింది.

## అక్టోబర్ 1న కరువు మండలాల ప్రకటన

**-- 513 మండలాల్లో కరువు ఛాయలు**
**-- ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు**
**-- వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 19):** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ--ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 ఖఓల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు.

## అట్టహాసంగా ఆసియా క్రీడలు ప్రారంభం..

జపాన్‌లోని ఐచి-నగోయాలో 20వ ఆసియా క్రీడలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పాలోమా మిజుహో స్టేడియంలో జరిగిన ఆరంభ వేడుకల్లో భారత బృందానికి పతాకధారులుగా కబడ్డీ ప్లేయర్ పవన్ సెహ్రావత్, ఒలింపిక్ పతక విజేత మను భాకర్ వ్యవహరించారు. వీరిద్దరూ త్రివర్ణ పతాకాన్ని చేతబూని భారత బృందాన్ని ముందుండి నడిపించారు.

ఈ మెగా ఈవెంట్‌లో భారత్ తరఫున 36 క్రీడల్లో 503 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. వాస్తవానికి పురుషుల విభాగంలో ఫ్లాగ్ బేరర్‌గా షాట్‌పుటర్ తాజిందర్‌పాల్ సింగ్ తూర్‌ను ఎంపిక చేశారు. అయితే, అతడికి సంబంధించిన సెరిమోనియల్ కిట్ సకాలంలో అందకపోవడంతో వేడుకకు హాజరు కాలేకపోయాడు.

దీంతో అతడి స్థానంలో పవన్ సెహ్రావత్‌కు ఈ గౌరవం దక్కింది. గత ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత కబడ్డీ జట్టులో పవన్ సభ్యుడిగా ఉన్నాడు. మహిళల విభాగంలో పతాకధారిగా వ్యవహరించిన మను భాకర్, పారిస్ 2024 ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించింది.

స్వతంత్ర భారత చరిత్రలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి అథ్లెట్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఈ క్రీడల్లో ఆమె 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లలో పోటీపడనుంది.

గతంలో హాంగ్‌జౌ 2022 ఆసియా క్రీడల్లో 107 పతకాలతో రికార్డు సృష్టించిన భారత్, ఈసారి ఆ ప్రదర్శనను అధిగమించి మరిన్ని పతకాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న బిఎస్.మక్బూల్ అహ్మద్



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:19:** కదిరి నియోజకవర్గం,కట్టారుపల్లిలో వేమా నంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణను అభినందిస్తూ,"వినాయక చవితి వేడుకలను చాలా బ్రహ్మాండంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు" అని మక్బూల్ అన్నారు. భక్తి, ఐక్యత,సంప్రదాయాలకు ప్రతీకగా కట్టారుపల్లిలో నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వేమా నంద రెడ్డికి,నిర్వాహకులకు మరియు గ్రామ ప్రజలకు మక్బూల్ అభినందనలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతిపై ఢిల్లీలో మంత్రి పయ్యావుల ప్రసంగం



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 19 :** వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అవసరమైన ఆర్థిక వ్యూహాలు, పెట్టుబడుల సమీకరణ, రాష్ట్రాల ఆర్థికాభివృద్ధి వంటి కీలక అంశాలపై ఢిల్లీలో నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్‌లో రెండో రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం, ఆర్థిక వృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగించారు.పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఈ సందర్భంగా వివరించారు.

## కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం"




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 19** ధర్మవరం పట్టణంలోని స్థానిక కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ.ఏ. ఆదినారాయణ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా.కె.సుందరేశ్వర్ రావు గారి అధ్యక్షతన " స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుందరేశ్వర్ రావు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లో భాగంగా కళాశాల చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు పారిశుధ్యం విద్యార్థుల అందరి బాధ్యత ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని, అది మనల్ని ఆరోగ్యవంతులుగా చేస్తుందని,ప్రతి ఒక్కరు బాధ్యతగా వుండాలని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాలలో పరిసర ప్రాంతాలను చక్కగా శుభ్రపరచి కళాశాల ఆవరణంలోని చెత్తను తొలగించి మొక్కలు నాటి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ .ఏ.ఆదినారాయణ, డా. హరి ప్రసాద్,మహీధర్ రావు,బి.ఆనంద్,ఏ. సౌజన్య లక్ష్మి, ఎస్ ఒబులపతి,తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుందరేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## నాలుగు దశాబ్దాల పేదల కల సాకారమైన వేళ




-మొదటిపేజీ తరువాయి

పయనం" అని ఆయన స్పష్టం చేశారు. నగరంలో నెట్ జీరో కాన్సెప్ట్‌ను అనుసరించాలని, గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించాలని ప్రజలకు అభ్యర్థించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# అనంతలోఅక్టోబర్ 23వ తేదీన కేంద్రంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు





ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

నగరంలోని జేఎన్టీయూలో ముందస్తుగా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ, జిల్లా కలెక్టర్..

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 19 :** అనంతపురం జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (ఊరా జుణదీ) ఆధ్వర్యంలో 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించబోతుండగా, ఇందుకు సంబంధించి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (ఏపీఈడిబి) సీఈఓ సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం సిఐఐ భాగస్వామ్య సదస్సు – 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, అతిథి గృహంలో ముందస్తుగా ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఈడిబి సీఈఓ మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో కార్యక్రమానికి వచ్చే డెలిగేట్స్, వీఐపీల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జేఎన్టీయూలో ఆడిటోరియం అందంగా కనిపించాలని, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ముందుగానే పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆడిటోరియం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, జేఎన్టీయూ అతిథి గృహం, తదితర ప్రాంతాల్లో పర్యటించి సీఈఓ పలు సూచనలు జారీ చేశారు. ఈ సిఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సీనియర్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొంటారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకి అనుగుణంగా ఉన్న స్థానిక అవకాశాలను ప్రదర్శించడం, పెట్టుబడి అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం, మరియు ప్రాంతీయ ఎంఎస్ఎంఈలు మరియు పరిశ్రమలను జాతీయ మరియు ప్రపంచ భాగస్వాములతో అనుసంధానించడం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ మేనేజర్ అనంత్, ఏపీఐఏసీ జెడ్ఎం నాగకుమార్, జేఎన్టీయూ విసి సుదర్శన్ రావు, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్డీవో ప్రేమంతకుమార్, తహసీల్దార్ రాజా, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అధికారులు, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో ప్రశాంతంగాగణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో డ్రోన్లతో నిఘా

**అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు**


**అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 19** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్లతో నిఘా మధ్య ప్రశాంతంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించడం జరిగిందని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. ?అనంతపురం నగరంలో కొనసాగుతున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర వేళ అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. శోభాయాత్ర ప్రశాంతంగా సాగేందుకు, భక్తులకు మరియు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా లిజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ అన్నారు పోలీసులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగా శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలు, రద్దీ కూడళ్లపై డ్రోన్ కెమెరాల ద్వారా ముమ్మర నిఘా ఏర్పాటు చేశావని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు . డ్రోన్లతో కంట్రోల్ రూమ్ నిఘా:లి నగరంలోని సున్నిత ప్రాంతాలు, ప్రధాన కూడళ్లపై డ్రోన్లను ఎగురవేస్తూ కంట్రోల్ రూమ్ నుంచి క్షణక్షణం పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. శాంతిభద్రతల రక్షణ:లి అనుమానాస్పద వ్యక్తులు లేదా అవాంఛనీయ చర్యలకు పాల్పడే వారిపై డ్రోన్ల ద్వారా ప్రత్యేక కన్ను ఉంచినట్లు అధికారులు తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ....




**అంకుశం న్యూస్, అమరావతి, సెప్టెంబర్ 19** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులను ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి. ఎల్నినో కారణంగా ఏర్పడిన కరువును అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలని విజ్ఞప్తి. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ఉచిత విత్తనాలు అందించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు.

## యువత భవితకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




**అంకుశంన్యూస్ నంద్యాల్ సెప్టెంబర్ 19** యువశక్తి నిర్వీర్యం కాకూడదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారని, యువ శక్తి, అణు శక్తి కన్నా మిన్న అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులు, యువతతో నేరుగా ముచ్చటిస్తూ వారి ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. యువత తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగా, వాటిని ఆసక్తిగా విన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వారి ప్రశ్నలకు సమాధానాలు అందిస్తూ భవిష్యత్తు అవకాశాలు, ఉన్నత విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు.

## స్వచ్ఛ మడకశిరగా అభివృద్ధి చేద్దాం

'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర'లో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

'గ్రీన్ స్పేస్' 'పబ్లిక్ టాయిలెట్' ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**అంకుశం న్యూస్ మడకశిర,సెప్టెంబర్,19:.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు శనివారం మడకశిర నగర పంచాయతీ పరిధిలో పర్యటించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మడకశిర నగర పంచాయతీ పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద గ్రీన్ స్పేస్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన'పబ్లిక్ టాయిలెట్' లను కలెక్టర్ గారు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు, పట్టణాల ఆహ్లాదకరమైన వాతావరణానికి మొక్కల పెంపకం ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను అధికారులు, మున్సిపల్ సిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. పట్టణాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే వీటి నిర్వహణను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర మున్సిపల్ కమిషనర్,మడకశిర తహసీల్దార్ ముకుంద,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి,నగర పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారి అశ్వర్థ గుణదత్తకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

**అరుదైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలు జిల్లాకు చెందిన చిన్నార**



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:19:** అరుదైన వ్యాధితో బాధపడుతున్న మూడేళ్ల అశ్వర్థ గుణదత్తకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన నెల రోజుల వేతనాన్ని సాయంగా అందజేశారు.కర్నూలు జిల్లాకు చెందిన హరీష్ కుమార్,నవ్యశ్రీ దంపతులకు ఇద్దరు సంతానం కాగా పెద్దకుమారుడు అశ్వర్థ గుణదత్త(3)కు జన్యుపరఅరుదైన వ్యాధి సోకింది.ఈ వ్యాధి కారణంగా కండరాలు బలహీనమై నిల్చోలేని,కూర్చోలేని పరిస్థితి.ఖరీదైన ఇంజెక్షన్ వేయించాలని,లేకపోతే చిన్నారికి ఇవ్వకపోతే ప్రాణానికే ప్రమాదం అని వైద్యులు తెలిపారు.సామాజిక మాధ్యమం ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలోనే స్పందించారు.చిన్నారి వైద్య ఖర్చులకు నెల జీతం అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.శనివారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆ చిన్నారి తాతయ్య పుల్లయ్యకు తన నెల రోజుల వేతనానికి సంబంధించిన చెక్కును ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందజేశారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.భవిష్యత్ ఆ చిన్నారికి మరింత సాయం అందేలా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు.

## విద్యుత్ భూ సమస్యలను త్వరగా పరిష్కరించండి...

అధికారులకు నిర్లక్ష్యం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సునీతా...



**అంకుశం న్యూస్, రాప్తాడు, సెప్టెంబర్ 19** గ్రామాల్లో విద్యుత్, భూ సమస్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు ఓపిగ్గా విన్నారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, పింఛన్లు వంటి వాటి మీద అర్జీలు వచ్చాయి. కొన్ని చోట్ల విద్యుత్ సమస్య ఉందని చెప్పడంతో వెంటనే అధికారులతో మాట్లాడారు. అసలే నీరు తక్కువగా ఉందని. వ్యవసాయానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. సమస్య తెలిసిన వెంటనే విద్యుత్ సిబ్బంది స్పదించాలన్నారు. భూముల సమస్యలపై కూడా ఎమ్మెల్యే సునీత ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. కింది స్థాయిలో పరిష్కరించదగ్గ వాటిపై కూడా నిర్లక్ష్యం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏ విభాగంలో సమస్య పరిష్కారమవుతుందనేది చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్నింటికీ పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో రెవెన్యూ, విద్యుత్ సమస్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశిలిస్తున్నట్టు చెప్పారు. ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా చేస్తున్నామన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పింఛన్ల చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారని. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేసే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.1.50లక్షల

**సాయం చేసిన ఎమ్మెల్యే సునీత...**





**అంకుశం న్యూస్, రాప్తాడు, సెప్టెంబర్ :19** రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే సునీత చొరవతో ఆర్థిక సాయం అందింది. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన జి.సుధాకర్ రెడ్డి నాలుగేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత సీఎం చంద్రబాబు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి కుటుంబ పరిస్థితి వివరించగా.. వారు తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1లక్ష 50వేల రూపాయలను మంజూరు చేశారు. శనివారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో సుధాకర్ రెడ్డి సతీమణి రాణికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన కటిక సంఘం సోదరులు



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:19:** తెలుగుదేశంకూటమి పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీని వీడి కటిక సంఘానికి చెందిన పలువురు సోదరులు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారం,నియోజకవర్గ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలగిరి ఇనాయత్,ఇర్ఫాన్, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# గరుడసేవ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో సేవలు అందించాలని సూచన





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 18** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడవాహన సేవను పురస్కరించుకుని టీటీడీ చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్ బి.ఆర్. నాయుడు శనివారం పరిశీలించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో డా. ఎ. శరత్, సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు, ఇతర అధికారులతో కలిసి శ్రీవారి ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలను చైర్మన్ పరిశీలించారు. గరుడసేవను దర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాదం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీలించి, భక్తులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. టీటీడీ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గరుడవాహన సేవను దర్శించేందుకు తరలివచ్చిన భక్తులతో మాడవీధుల్లోని గ్యాలరీలు నిండిపోవడంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు, సిబ్బంది నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# జమ్ములబండ ప్రభుత్వ పట్టు పరిశ్రమ ఫారంను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ మడకశిర,సెప్టెంబర్,19:** శ్రీ సత్యసాయి జిల్లా, గుడిబండ మండలం, జమ్ములబండ గ్రామంలోని ప్రభుత్వ పట్టు పరిశ్రమ (సెరికల్చర్) ఫారంను జిల్లా కలెక్టర్ ఈరోజు క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా ఫారంలో సాగు చేస్తున్న వన్య పట్టుపురుగుల ఆహార మొక్కల పెంపకాన్ని కలెక్టర్ గారు సమగ్రంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా టస్సర్ పట్టు పురుగులకు ఆహారమైన 'టెర్మినేలియా అర్జున' 'టెర్మినేలియా టొమెంటోసా' మొక్కలతో పాటు, మూగా పట్టు పురుగుల ఆహార మొక్కలైన 'సోమ్', 'సోలు' మొక్కల సాగు మరియు వాటి నిర్వహణ పద్ధతులను ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ ఆహార మొక్కల అభివృద్ధిని 'ారూారా' కార్యక్రమం కింద మడకశిర డివిజన్ పట్టు పరిశ్రమ సిబ్బంది చేపట్టారు. ఈ మొక్కల వరుసల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో భూసారాన్ని పెంచేందుకు, తేమను కాపాడేందుకు వివిధ రకాల విత్తనాలతో ాతీవ-ఎశీఅంశీఅ ఎతీఎ ంశీఞఅఅస్త్ర (వర్షకాలానికి ముందే పొడి విత్తనాలు చల్లే పద్ధతి) పాటించడాన్ని అధికారులు కలెక్టర్ గారికి చూపించారు. మడకశిర డివిజన్ సెరికల్చర్ సిబ్బంది చేపట్టిన క్షేత్రస్థాయి అభివృద్ధి పనులపై కలెక్టర్ గారు సంతృప్తి వ్యక్తం చేస్తూ, వారి కృషిని అభినందించారు.టస్సర్, మూగా ఆహార మొక్కల పెంపకం మరియు వన్య పట్టు పురుగుల పెంపకానికి సంబంధించి భవిష్యత్తు ప్రణాళికలతో పాటు దశలవారీ పురోగతి నివేదికను త్వరగా సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ సంచాలకులు (ూఇూ - మడకశిర) ఎ. హనుమంతరాయ జిల్లా కలెక్టర్ గారికి వన్య పట్టు పురుగుల పెంపకం మరియు ఆహార మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్శనలో ూఇూతో పాటు సెరికల్చర్ ఆఫీసర్ (ూూ), అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ (ూూూ) మరియు క్షేత్రస్థాయి పట్టు పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు

# బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పాలాభిషేకం



**అంకుశ న్యూస్, పెనుగొండ, సెప్టెంబర్:19** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ మండల కేంద్రం అంబేద్కర్ సర్కిల్ నందు గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ హైకోర్టు హమారా ప్రసాద్ రాసిన వంటి కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని రద్దు చేయాలని అదే విధంగా అమర ప్రసాద్ అరెస్టు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగా బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలహారం వేయడం జరిగినది. ఈ సందర్భంగా శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు,బహుజన చైతన్య వేదిక మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అనే చట్టంలో పొందుపరిచిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థ ఈరోజు మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గౌరవాన్ని కోట్లాదిమంది అంబేద్కర్ అభిమానుల ఆత్మ గౌరవాన్ని తెలంగాణ హైకోర్టు కాపాడిందని వేల సంవత్సరాల నుండి ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్నటువంటి సాంఘిక దురాచారాల నుండి కాపాడినది డాక్టర్ అంబేద్కర్ అని అంబేద్కర్ బావా చాలని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని జై భీమ్ నినాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉన్నదని అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం వలనే ఈ దేశంలో మన హక్కులు స్వతంత్రాలు కాపాడబడతాయని భవిష్యత్తులో హమారా ప్రసాద్ వంటి దుర్మార్గులు మరొకరు ఇటువంటి దుర్మార్గమైన ఆలోచన చేసే పరిస్థితులు రాకుండా బలమైన హెచ్చరికలు ఇవ్వాల్సిన అవసరం ప్రతి ఒక్క బహుజనుడుకు ఉండదని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ దేశంలో అంబేద్కర్ అభిమానులకు ఇతర వర్గాల మధ్య జాతీయ భద్రతా సమస్యలను తలెత్తే పరిస్థితులు కల్పించిన హమారా ప్రసాద్ పై రాజ ద్రోహం కేసు నమోదు చేసి తీవ్రంగా శిక్షించాలని శివరామకృష్ణ పేర్కొనడం జరిగినది ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక గౌరవాధ్యక్షుడు యంగ్ ఇండియా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ లీడర్ రామాంజనేయులు, రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఆంద్రూస్,కోశాధికారి రాంపురం రామాంజ నేయులు, కొండంపల్లి హనుమంతు నాయక్, కోనాపురం కొల్లప్ప, కోనాపురం మారుతి, మంగాపురం లక్ష్మణ్, తిమ్మాపురం నరసింహులు,పెనుగొండ మండల అధ్యక్షుడు నాగులూర్ శివ, జిల్లా సలహాదారుడు రంగేపల్లి కదిరప్ప, ఎస్సీ కాలనీ యూత్ రాజులు, రాజశేఖర్, చిన్నంతూర్ నారాయణప్ప, చల్లపల్లి ఓబుళపతి, సానిపల్లి చక్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అనంత నగరంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 19 :** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని బరమప్ప వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం పోషణ్ మాహ్ (జాతీయ పోషకాహార నెల) వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించారు. ఇందులోభాగంగా పోషకాహార మరియు సంక్షేమ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి బాలింతలు మరియు స్థానిక లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా ముచ్చటించారు. తల్లులు మరియు పిల్లల హిమోగ్లోబిన్ (ఎఎ) స్థాయిలను తనిఖీ చేయడం, పిల్లల బరువులను ట్రాక్ చేయడం, మరియు అంగన్‌వాడీ కేంద్రం (ూఔజ) యొక్క సమగ్ర పనితీరును సమీక్షించడం వంటి ముఖ్యమైన విషయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డిజిటల్ వ్యాప్తి ప్రయత్నాలను కూడా పరిశీలించారు. ప్రీస్కూల్ గ్రూపుల (ూా1 మరియుూా2) వాట్సాప్ గ్రూపులలో రెగ్యులర్ మెసేజింగ్ మరియు అప్‌డేట్‌లు (ాూవీ) చురుకుగా షేర్ చేయబడుతున్నాయో లేదో తనిఖీ చేశారు. అలాగే పిల్లల బరువులను ఖచ్చితంగా కొలవడానికి ఉపయోగించే ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను (ూూా) జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ మాహ్ యొక్క ప్రధాన పోషకాహార మరియు సామాజిక విలువలపై తెలియజేశారు. దైనందిన ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవాలన్నారు. తాజా, వేడి మరియు స్థానికంగా తయారు చేసిన భోజనాన్ని తీసుకోవాలన్నారు. సమాజ భాగస్వామ్యాన్ని మరియు సంస్థాగత బాధ్యతను పెంపొందించుకోవాలని, ప్రజా సంక్షేమంపట్ల సామూహిక బాధ్యతను హైలైట్ చేస్తూ, "మన అంగన్‌వాడీ, మన బాధ్యత" అని పేర్కొన్నారు. తల్లులు, పిల్లల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి ప్రతి ఒక్కరూ ఈ కేంద్రంపై బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.సాజిదా బేగం, అనంతపురం అర్బన్ సీడీపీవో సి.లలితమ్మ, సూపర్‌వైజర్ హేమలత, మరియు స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 19 :** అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రంథాలయ ప్రాంగణాన్ని కలియతిరిగి, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు మరియు మౌలిక వసతుల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ?ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి ఏ విధమైన పుస్తకాలు కావాలి, ఇతర వసతులు ఎలా ఉన్నాయనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ప్రాంగణంలోని ఎన్.టి.ఆర్. స్టడీ సెంటర్ పురోగతిపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్, దానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు స్థానిక సంస్థల నుండి గ్రంథాలయానికి రావాల్సిన బకాయి ఉన్న 'లైబ్రరీ సెస్' వివరాలను కార్యదర్శి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, ప్రతాప్ రెడ్డి, జయరాం, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది రామాంజినమ్మ, కిరణ్, జీవన మరియు ఇతర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం

రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 19** ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు నియోజకవర్గ పర్యటనపై గ్రామ గ్రామాన చర్చ మొదలైంది. లోకేష్ పర్యటనకు తరలివచ్చేలా టీడీపీ శ్రేణులు భారీగా సన్నాహకాలు చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం రూరల్, ఆత్మకూరు మండల నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈనెల 22న మంత్రి లోకేష్ పర్యటనకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే సునీత వివరించారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని.. నాయకులు ఎమ్మెల్యేతో అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవీంద్ర విగ్రహాల ఆవిష్కరణ ఉండటంతో చాలా మందిలో ఆసక్తి ఏర్పడిందన్నారు. ఆ కార్యక్రమం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ పర్యటనకు ఎంత మంది వచ్చినా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కార్యకర్తలను గ్రామం నుంచి తీసుకొచ్చి.. తిరిగి వారు ఇంటికి చేరే వరకు నాయకులే బాధ్యత తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఎంత బలంగా ఉందనేది.. ఈ పర్యటన ద్వారా తెలియజేద్దామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## ఐఎంఎం బాషా ఇంటికి టీడీపీ ముఖ్య నేతలు

బాషా ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 19** గత కొన్ని రోజులుగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న టీడీపీ మైనార్టీ నాయుడు ఐఎంఎం బాషా ఇంటికీ పార్టీ ముఖ్యనాయకులు వెళ్లారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మైనార్టీ టిడిపి నాయకులు శనివారం బాషా ఇంటికి వెళ్లి మాట్లాడారు. బాషా నాయకులతో తన సమస్యల గురించి చెప్పుకున్నారు. పార్టీ కోసం చాలా ఏళ్ల నుంచి కష్టపడుతున్నానని.. ఆర్థికంగా కొంత ఇబ్బంది పడుతున్నట్టు చెప్పారు. తనకు 3వ్యక్తిగత కేసులు ఉన్నాయని వాటికి తనకు ఎలాంటి సంబంధం లేదని భాషా తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందిస్తూ చట్టపరంగా సాధ్యమైన పరిష్కార మార్గాలు చూపిస్తామని అన్నారు. అలాగే ముస్లిం మైనార్టీలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని.. గత ఎన్నికల ముందు చెప్పామన్నారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు బాషాకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆర్థికపరమైన అంశాలన్నింటికీ సాయం చేస్తామన్నారు. అలాగే ఇళ్ల పట్టాల అంశంపై ఇప్పటికే పరిశీలన జరుగుతోందని.. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే మైనార్టీలకు కచ్చితంగా పట్టాలు ఇస్తామన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంతో బాషా సంతృప్తి వ్యక్తం చేశారు. తనకు పార్టీపై కానీ, నాయకులపై ఎలాంటి చెడు అభిప్రాయం లేదన్నారు. తాను పార్టీకి విధేయుడిగానే ఉంటానని బాషా తెలిపారు. ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు మా ఇంటికి వచ్చి నాతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.